25-02-2025
మంగళవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 160 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## వికసిత భారత్ లక్ష్యంగా అడుగులు

■ బడ్జెట్ ప్రసంగంలో గవర్నర్ నజీర్



✍ జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 23:

ఏపీలో గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఇబ్బందులు పడ్డారని, అందుకే కూటమికి విజయం అందించారని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. సోమవారం ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం, సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు జరుగనుంది. అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీర్చుతున్నాం. మెగా డీఎస్సీతో టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు సంతకం చేశాం. రాష్ట్రంలో పాలన గాడిన పెడుతున్నామని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేసేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గవర్నర్ ప్రసంగం అనంతరం సభ రేపటికి వాయిదా పడింది.సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, భారత ప్రధాని నరేంద్ర మోదీల నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు ఎన్డీయే కూటమికి ఘనం విజయాన్ని అందించారు. గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లో జరిగిన దుర్వినియోగంతో విపత్కర పరిస్థితి తలెత్తింది. గత ఐదేళ్లలో (201924) జరిగిన దుర్మార్గపు పాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచుకు చేర్చింది. రాష్ట్ర వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుక తవ్వకాల్లో

...మిగతాది 2 లో

## రెస్క్యూ ఆపరేషన్ కు ఇబ్బందులు



✍ జయభేరి, నల్గొండ, ఫిబ్రవరి 23:

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్. మంత్రులతో మాట్లాడారు సీఎం. కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులను అప్రమత్తం చేశారు.మరోవైపు సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు రెండో రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆర్మీ, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు విశ్వప్రయత్నాలు చేశాయి. అయినా ఫలితం లేకపోయింది. టీబీఎం మెషిన్ సమీపం వరకు వెళ్లారు. బాధితుల పేర్లు పెట్టి పిలిచినా ఎలాంటి సమాచారం లేదు. టన్నెల్ లోపల అంతా బురదమయంగా మారింది.టీబీఎం యంత్రంపై భాగం కుంగిపోయింది. దీంతో ఇతర పరికరాలు అడ్డంగా మారడంతో ముందుకెళ్లలేని పరిస్థితి అక్కడ తలెత్తింది. ఉమ్మడి కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలంలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువఎస్ఎల్‌బీసీ సొరంగంలో శనివారం ఉదయం పైకప్పు కూలింది. ఘటన సమయంలో లోపల 8 మంది చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు రాష్ట్రప్రభుత్వంతోపాటు సైన్యం పని చేస్తోంది.శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ ఘటన వద్ద సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతూ ఉన్నాయి. 14వ కిలోమీటరు వద్ద సొరంగంలో చిక్కుకున్న

...మిగతాది 2 లో

## 300 రోజులుగ్గా ఐఏఎస్ఏఎస్ లోనే..

...మిగతాది 2 లో



## 55,163 ఉద్యోగాలు ఇచ్చింది నిజం కాదా..?

■ ఎన్నికల బరిలో నిలబడని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ ను ప్రశ్నించే అర్హత ఉందా.. సీఎం రేవంత్ రెడ్డి

✍ జయభేరి, నిజామాబాద్:

పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టింది.ప్రభుత్వానికి, పట్టభద్రులకు వారిధి గా ఉంటారనే నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టాం. బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు, కుతంత్రాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలహీన పర్చాలని ప్రయత్నిస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నాడు అయన నిజామాబాద్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గోన్నారు. రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించి, తెలంగాణతో మీకు సంబంధం లేదని పేగు బంధం తెగిపోయిందని ఫామ్ హౌస్ పడుకోమని చెప్పారు. కేసీఆర్ అందుకే ఫామ్ హౌస్ లో పడుకున్నారు.. అయినా కుట్రలు ఆపలేదు. కాంగ్రెస్ ను గెలిపించి వద్దని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ వాళ్లు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారు..? అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది.. పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది..ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు లేరు. ఎన్నికల్లో పోటీ చేయని పార్టీ కి రాజకీయ పార్టీ అని చెప్పుకునే అర్హత ఉందా..? తెలంగాణ ఉద్యమాన్ని పట్టభద్రులు ముందుండి నడిపారు. ఎన్నికల బరిలో నిలబడని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ ను ప్రశ్నించే అర్హత ఉందా..? పది నెలలలో ఏమీ చేయలేని కాంగ్రెస్ ను అంటున్న బీఆర్ఎస్ పదేళ్లలో ఏం చేసింది..?

...మిగతాది 2 లో

బీఆర్ఎస్ వాళ్లు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారు..? అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది.. పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది..ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు లేరు. ఎన్నికల్లో పోటీ చేయని పార్టీ కి రాజకీయ పార్టీ అని చెప్పుకునే అర్హత ఉందా..? తెలంగాణ ఉద్యమాన్ని పట్టభద్రులు ముందుండి నడిపారు. ఎన్నికల బరిలో నిలబడని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ ను ప్రశ్నించే అర్హత ఉందా..? పది నెలలలో ఏమీ చేయలేని కాంగ్రెస్ ను అంటున్న బీఆర్ఎస్ పదేళ్లలో ఏం చేసింది..? ఎన్నికల కోడ్ కారణంగా ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు మాత్రమే మాకు పరిపాలన చేసే అవకాశం వచ్చింది.. పదేళ్లలో నిరుద్యోగ సమస్య కారణంగా అనేక మంది యువతీ యువకులు ఆత్మహత్య లు చేసుకున్నారు. పదేళ్లలో కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరగడమే సరిపోయింది.. నోటిఫికేషన్లు రాలేదు.. నియామకాలు చేయలేదని అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది నిజం కాదా..? మేం 55 వేల ఉద్యోగాలు ఇస్తేనే కాంగ్రెస్ కు ఓటు వేయండి..

## దేశానికి అన్నం పెట్టే.. రైతన్నతో కన్నీళ్లు పెట్టిస్తున్నారు

■ కాంగ్రెస్ పాలనపై హరీశ్‌రావు విమర్శలు గుప్పించిన హరీశ్‌రావు



✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 24:

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కష్టాలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. మొన్న మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసులు టోకెన్లు జారీ చేస్తే.. నేడు జగిత్యాలలో రైతులు పాస్ బుక్కులు, ఆధార్

...మిగతాది 2 లో



## 49 వేల కోట్లు కావాలి


ప్రభుత్వానికి పంచాయతీ రాజ్ అధికారుల ప్రతిపాదనలు

✍ జయభేరి, హైదరాబాద్:

పంచాయతీ రాజ్ శాఖ 2025, 26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు రూపొందించింది రూ.49.44 వేల కోట్లతో బడ్జెట్ తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. గతేడాది కన్నా ఈసారి రూ.వెయ్యి కోట్లు అదనంగా బడ్జెట్ అంచనాలు పెట్టింది. ఈసారి బడ్జెట్ అంచనాల్లో అత్యధికంగా ఆపరేషన్, పథకాల నిర్వహణకు రూ.8,963.63 కోట్లు

...మిగతాది 2 లో

## భానుడి ఉగ్రరూపం



✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 23:

తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ ఏడాది చాలా త్వరగా ఎండా కాలం సీజన్ మొదలైంది. జనవరి చివరి వారం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక ఫిబ్రవరి నుంచి పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయటపట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉదయం

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఉద్యోగాలు ఇచ్చింది నిజం కాదా..?

ఎన్నికల కోడ్ కారణంగా ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు మాత్రమే మాకు పరిపాలన చేసే అవకాశం వచ్చింది.. పదేళ్లలో నిరుద్యోగ సమస్య కారణంగా అనేక మంది యువతీ యువకులు ఆత్మహత్య లు చేసుకున్నారు. పదేళ్లలో కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరగడమే సరిపోయింది.. నోటిఫికేషన్లు రాలేదు.. నియామకాలు చేయలేదని అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది నిజం కాదా..? మేం 55 వేల ఉద్యోగాలు ఇస్తేనే కాంగ్రెస్ కు ఓటు వేయండి.. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఒలంపిక్స్ లో బంగారు పతకం తేలేకపోయింది. ప్రపంచంతో పోటీ పడలేక పోతున్నామనే తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ కు చెందిన నిక్హత్ జరీన్ కు రెండు కోట్ల నగదు ఇచ్చి గ్రూప్ 1 ఆఫీసర్ గా నియమించింది నిజమైతే కాంగ్రెస్ కు ఓటు వేయాలి. భారత బౌలర్ సిరాజ్ కు అన్ని మినహాయింపులు ఇచ్చి గ్రూప్ వన్ ఉద్యోగం ఇచ్చాం. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వం ఆదుకుంటుందని నిరూపించాం.
వరంగల్ కు చెందిన కీర్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చి 25 లక్షల ఆర్థిక సాయం చేశాం. నిజామాబాద్ రైతులు దేశానికి తలమానికం.. నిరసనలతో ప్రభుత్వాలను గడగడలాడించడంలో నిజామాబాద్ రైతులు ముందుంటారు. ఇరవై ఐదు లక్షల యాభై వేల మంది రైతులకు 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తేనే కాంగ్రెస్ కు ఓటు వేయాలి. రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి యేడాదికి 12 వేలు ఇస్తున్నాం. నిజామాబాద్ లో కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు తీసుకురావడం వల్లనే పసిడి పంటలు పండుతున్నాయి. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తేనే కాంగ్రెస్ కు ఓటు వేయాలి. ఆర్థిక ఇబ్బందులను అధిగమించుకుంటు ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్నాం. 8 వేల కోట్లు తీర్చడానికి నా నడుము వంగిపోతోంది. ఖజానా ఖాళీ చేసి ఫామ్ హౌస్ కు పోయి పడుకుంటే బకాయిలు ఇవ్వడానికి మాకు చాలా కష్టం అవుతుంది. ప్రతి నెలా వెయ్యి కోట్ల బకాయిలు చెల్లించడానికి ప్రయత్నం చేస్తాం. మాటకు కట్టుబడే పార్టీ కాంగ్రెస్. బండి సంజయ్.. ఆకాశమంత ఎగిరి దూకుతున్నడు. బడా బీసీలమని బండి సంజయ్, మోదీ చెపుతున్నారు. 2021 లో బీజేపీ జనగణన ఎందుకు చేయలేదు.. అందులో కుల గణన చేయలేదు. వందేళ్లలో బీసీ కులగణన చేయకపోతే మీ రేవంత్ రెడ్డి నెలలో కుల గణన చేసి లెక్కలు ముందు పెట్టాడు. 100 యేళ్ల కులగణన సమస్యను నేను తీర్చాను. వండుకున్న అన్నం లో ఉప్పు వేసి తినకుండా చేయడానికి బీజేపీ నేతలు కుట్ర చేస్తున్నారు. బలహీన వర్గాలకు లెక్క తప్పు అయితే బండి సంజయ్.. ఎత్తి చూపించాలి.. సొల్లు వాగుడు వాగడం కాదు. సమగ్ర కుటుంబ సర్వే అనే చిత్తు కాగితాన్ని చూపిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ కు చట్టం చేసి మంత్రివర్గంలో ఆమోదించాం. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసింది రేవంత్ రెడ్డి కాదా..? వర్గీకరణ చేసింది రేవంత్ రెడ్డి అయితే కాంగ్రెస్ కు ఓటు వేయాలి. సమస్యకు పరిష్కారం చూపించిన నా వైపు దళిత సోదరులు నిలబడాలి. శాసనమండలి లో పట్టభద్రుల సమస్య ను ప్రస్తావించి పరిష్కరించే నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ కావాలని అన్నారు.

## 49 వేల కోట్లు కావాలి

అవసర మవుతాయని అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో తెలిపారు. ఇందులో వేతనాలు, రిపేర్లు, మౌలిక వసతులు, గ్రిడ్ కు రూ.1,841.7 కోట్లు, విద్యుత్ వినియోగ చార్జీలకు రూ.5,876.95 కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీకి చెల్లించాల్సిన వాటర్ చార్జీలు రూ.986.59 కోట్లు, మురుగునీటి శుద్ధి చార్జీలు రూ.1,98.81 కోట్లు, రవాణా కోసం రూ.9.47 కోట్లు, వేసవిలో అమలు చేయాల్సిన పనుల కోసం రూ.50.7 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు చేశారు. అలాగే రాష్ట్ర ప్రణాళిక కింద పథకాలకు రూ.1,504.36 కోట్లు, నాబార్డు ఆర్ఐడీఎఫ్ కు రూ.124.36 కోట్లు, మిషన్ భగీరథ పథకానికి రూ.979.07 కోట్లు, టీడీడబ్ల్యూఎస్సీఎల్ చెల్లింపులకు రూ.4,048.29 కోట్లు, వేతనాల జీతాల కోసం రూ.319.26 కోట్లను బడ్జెట్ అంచనాల్లో పొందుపర్చారు.

**ఈసారి పెరిగిన అంచనాలు:**
ఈ బడ్జెట్ లో ఎంపీపీ, జిల్లా పరిషత్ భవనాలకు నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని పంచాయతీ రాజ్ శాఖ కోరింది. 202425 సంవత్సరంలో రూ.11.08 కోట్లు బడ్జెట్ పెడితే 202526 సంవత్సరానికి రూ.728 కోట్లు కేటాయించాలని బడ్జెట్ లో పొందుపర్చారు. అలాగే, వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్ల మరమ్మతులకు అంచనాలు పెంచారు. నిరుడు వీటి కోసం రూ.200 కోట్ల కోసం ప్రపోజల్స్ పంపగా ప్రస్తుతం రూ.500 కోట్లకు పంపారు. మహిళా స్వయం సహాయక గ్రూపు సభ్యులకు బీమా కోసం గతేడాది రూ.55.41 కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్ లో 68.75 కోట్లు కావాలని ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో పేర్కొన్నారు. ఈసారి పంచాయతీ ఎన్నికలు ఉండడంతో ప్రత్యేకంగా రూ.3.25 కోట్లు అవుతాయని అంచనాలు రూపొందించారు.

## భానుడి ఉగ్రరూపం

10 గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో హైదరాబాద్ తో పాటు పలు ప్రధాన నగరాల్లోని రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం పూట ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మార్చి 1 నుంచి తెలంగాణ నిప్పుల కుంపటిగా మారటం ఖాయమని అంటున్నారు. రానున్న 5 రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నా.. ఆ తర్వాత మాత్రం భానుడి భగభగలు తప్పవని అంటున్నారు. ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్ లో 38.1 డిగ్రీలు, నిర్మల్ జిల్లా గింగాపూర్ లో 38.1 డిగ్రీలు, నాగర్ కర్నూల్ జిల్లా పెద్దముద్నూర్ లో 38 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది. ఇక ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. శుక్రవారం రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 16,293 మెగావాట్లు నమోదైనట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇలా అత్యధిక డిమాండ్ నమోదవడం ఫిబ్రవరి నెలలో ఇది నాలుగోసారని చెప్పారు. గత ఏడాది మార్చి 8న అత్యధిక డిమాండ్ 15,623 మెగావాట్లు నమోదు కాగా.. ఫిబ్రవరి 5న 15,820 మెగావాట్లు నమోదై ఆ రికార్డును దాటేసింది. మళ్లీ ఈ నెలలోనే 10, 19 తేదీల్లో అంతకుమించి నమోదైనట్లు చెప్పారు. తాజాగా శుక్రవారం మళ్లీ అత్యధిక డిమాండ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎప్పుడూ మార్చిలో అత్యధిక డిమాండ్ నమోదయ్యేదని.. ఈసారి మాత్రం ముందే నమోదైనట్లు చెప్పారు. ఇక ఎండలకు బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఉదయం 11 తర్వాత బయటకు వెళ్లకపోవటమే మంచిదని సూచిస్తున్నారు. చల్లని ప్రదేశాల్లో ఉండాలని.. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

## రెస్క్యూ ఆపరేషన్ కు ఇబ్బందులు

కార్మికులను కాపాడటం రెస్క్యూ బృందాలకు అత్యంత సవాల్ గా మారింది. పైగా టన్నెల్ లోకి నీరు వచ్చింది. దీంతో లోపలంతా బురద మారింది. ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లటం సిబ్బంది ఇబ్బందికరంగా మారింది. నెమ్మదిగా కష్టపడి టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు వెళ్లాయి రెస్క్యూ బృందాలు. అక్కడ ఎక్కువ స్థాయిలో బురద ఉండడం గమనించారు. బోరింగ్ మెషిన్ కు అవతలి వైపు కార్మికులు ఉన్నారు. బృందాలు మైక్ తో గట్టిగా కేకలు వేసినా అటువైపు నుంచి ఎలాంటి సమాధానం రాలేదన్నది ఎన్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ మాట. టన్నెల్ లోపల పేరుకుపోయిన బురద నీటిని తొలగించేందుకు సహాయక బృందాలు నిమగ్నమయ్యాయి. ప్రధానంగా లోకోమోటివ్ ట్రైన్, కన్వేయర్ బెల్ట్ లను ఉపయోగించి సొరంగం లోపల 13.5 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించారు. 11 నుంచి 13 కిలో మీటర్లు మధ్య ప్రాంతం నీటితో నిండి ఉందన్నారు. ప్రస్తుతం నీటిని తొలగించే ప్రక్రియలో చేపట్టినట్టు అధికారులు తెలిపారు. అది పూర్తయిన తర్వాత రెస్క్యూ కార్యకలాపాలను ప్రారంభిస్తామని తెలియజేశారు. టన్నెల్ లోపల నీటిని భారీ మోటార్లు పెట్టి శ్రీశైలం జలాశయంలోకి ఎత్తిపోస్తున్నాయి సహాయక బృందాలు. ఇందుకోసం ఐదు హైకెపాసిటీ పంపులను వినియోగించారు. లోపల విద్యుత్ సరఫరా లేని చోట కూలిపోయిన ఇనుప రెయిలింగ్, రాడ్లను తొలగించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎక్కువ కాంతి వెదజల్లే లైట్లను సొరంగంలోకి తీసుకెళ్లారు. అడ్డంగా ఉన్న ఇనుప కడ్డీలను తొలగిస్తే ఘటన జరిగిన ప్రాంతానికి సహాయక బృందాలు వెళ్లడానికి వీలవుతుందని చెబుతున్నారు ఇంజినీరింగ్ అధికారులు. సొరంగంలో విద్యుత్, సమాచార వ్యవస్థల వైర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదంతా అడవీ ప్రాంతం కావడంతో కనీసం మొబైల్ సిగ్నల్స్ అందుబాటులోకి రాలేదు. దీంతో సహాయక టీమ్ లు హై ఫ్రీక్వెన్సీ పరికరాలతో ప్రత్యేకంగా యాంటెనాలు రెడీ చేశారు. సమాచార వ్యవస్థ కోసం ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేకంగా ఒక శిబిరాన్ని ఏర్పాటు చేసింది.

# 300 రోజులుగా ఐఎస్ఎస్ లోనే..

**ఎనిమిది రోజుల కోసం వెళ్లి, దాదాపు 300 రోజులు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు సునీత విలియమ్స్. అయితే ఆమెను ఇంతకాలం అంతరిక్షంలోనే ఉంచడానికి కారణం.. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ రాజకీయాలే అంటూ ఇటీవల ట్రంప్ సంచలన కామెంట్ చేసారు. ఇక, తగుతునమ్మా అని.. ఆ కామెంట్లను ఎలన్ మస్క్ సమర్థించారు.**



మస్క్ తీరుపై మాజీ ఆస్ట్రోనాట్ మోగెన్సెన్ తీవ్రంగా మండిపడ్డారు. అబద్ధాలు చెప్పొదంటూ హెచ్చరించారు. ప్లాన్ చేసింది ఎనిమిది రోజులే కానీ... ఇప్పుడు, దాదాపు 300 రోజులు అంతరిక్షంలో చిక్కుకుపోవాల్సి వచ్చింది సునీతా విలియమ్స్. సాంకేతిక సమస్యల మధ్య భూమికి తిరిగి రావాల్సిన స్టార్ లైనర్ మొరాయిస్తుందంటూ... పరిష్కారం కోసం నాసా నెలల తరబడి ప్రయత్నాలు చేసింది. చివరికి, మొండిగా నమ్మిన బోయింగ్ ను కాదని.. మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ నుండి రెస్క్యూ ఫ్లైట్ ని పంపిస్తామని నాడు బైడెన్ ప్రభుత్వం చెబుతూ వచ్చింది. అప్పుడనీ.. ఇప్పుడనీ.. గతేడాది జూన్ నుండీ ఇప్పటి వరకూ సాగదీసి, లాగదీసి.. రాబోయే మార్చి నెలలో భూమికి తిరిగి వస్తారని ఇటీవలే ప్రకటించారు స్పేస్ ఎక్స్ అభివృద్ధి చేసిన డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ మార్చి 12వ తేదీన ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ కు వెళ్తుంది. మార్చి 19వ తేదీన వ్యోమగాములతో తిరిగి భూమిని చేరుతుందని ప్రకటించారు. ఇక, 8 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఎన్నో అనుమానాలను పటాపంచలు చేస్తూ మార్చి 19న సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ లు భూమ్మీద కాలుమోపనున్నారు.
అయితే, గత నవంబర్ లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న వ్యోమగాములకు సంబంధించి ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అందులో సునీతా విలియమ్స్ ఎప్పుడూ లేనంత సన్నగా కనిపించారు. వెయిట్ లాస్ అడ్వర్టైజ్ మెంట్ లో చూపించినట్లు 'అప్పుడు అలా, ఇప్పుడు ఇలా' అన్నవిధంగా సునీతా విలియమ్స్ ఫోటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. ఈ ఫోటోలో సునీతా విలియమ్స్ బరువు తగ్గినట్లుగా, నీరసంగా ఉన్నట్లు, బుగ్గలు లోపలికి వెళ్లినట్లుగా కనిపించారు. ఈ ఫోటో ఇంటర్నెట్ లో అందర్నీ ఆందోళనకు గురి చేసింది. ఆమె పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లనే ఆమె బలహీనంగా కనిపిస్తున్నారని అమెరికాకు చెందిన సియాటిల్ నివాసి, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణులు డాక్టర్ వినయ్ గుప్తా కామెంట్ చేశారు.
దీంతో సునీతా విలియమ్స్ ఆరోగ్య పరిస్థితిపై పెద్ద ఎత్తున చర్చ రాజుకుంది. అంతరిక్ష కేంద్రంలో ఎక్కువ రోజులపాటు ఉండటం వల్ల సునీత విలియమ్స్ ఆరోగ్యం క్షీణిస్తుందని, దీనికి అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా వైఫల్యమే కారణమంటూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వినిపించాయి. అయితే, పలు సందర్భాల్లో ISS లో తాము సేఫ్ గా ఉన్నట్లు ఇద్దరు వ్యోమోగాములు వెల్లడించారు.

**ఈ సుదీర్ఘ సమయంలో... సునీతా విలియమ్స్ అత్యధిక సమయం స్పేస్ వాక్ చేసిన మహిళా వ్యోమగామిగా రికార్డు కూడా నెలకొల్పారు. ఆమె 62 గంటల 6 నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచారు. వ్యోమనౌకలో సాంకేతిక సమస్య వచ్చినప్పుడు దాంట్లో నుంచి బయటకొచ్చి కొన్ని రిపేర్లు కూడా చేశారు. 6.5 గంటల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది. సునీత తొమ్మిదో స్పేస్ వాక్ కాగా.. విల్ మోర్ కు ఐదోది. మొత్తం 62.6 గంటల పాటు ఈ విన్యాసంలో సునీత పాల్గొన్నారు. దీంతో గతంలో నాసా వ్యోమగామి పెగ్గీ విట్సన్ పేరిట 60.21 గంటల పాటున్న స్పేస్ వాక్ రికార్డును సునీత అధిగమించారు.**



ఈ సుదీర్ఘ సమయంలో... సునీతా విలియమ్స్ అత్యధిక సమయం స్పేస్ వాక్ చేసిన మహిళా వ్యోమగామిగా రికార్డు కూడా నెలకొల్పారు. ఆమె 62 గంటల 6 నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచారు. వ్యోమనౌకలో సాంకేతిక సమస్య వచ్చినప్పుడు దాంట్లో నుంచి బయటకొచ్చి కొన్ని రిపేర్లు కూడా చేశారు. 6.5 గంటల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది. సునీత తొమ్మిదో స్పేస్ వాక్ కాగా.. విల్ మోర్ కు ఐదోది. మొత్తం 62.6 గంటల పాటు ఈ విన్యాసంలో సునీత పాల్గొన్నారు. దీంతో గతంలో నాసా వ్యోమగామి పెగ్గీ విట్సన్ పేరిట 60.21 గంటల పాటున్న స్పేస్ వాక్ రికార్డును సునీత అధిగమించారు. రిపేరింగ్ టైమ్ లో ISS నుంచి బయకొచ్చి, రేడియో ఫ్రీక్వెన్సీ గ్రూప్ యాంటినా వ్యవస్థ సహా ప్రైమరీ ఆబ్జెక్టివ్ లను పూర్తిచేశారు. అక్కడి ఉపరితలంపై నమూనాలను ల్యాబ్ విశ్లేషణ కోసం సేకరించారు. ఏది ఏమైనప్పటికీ.. ఆరు నెలల కంటే వ్యోమగాములు అంతరిక్షంలో ఎక్కువకాలం ఉంటే వారి ఎముకల సాంద్రత తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అందుకే, ఇన్ని రోజుల తర్వాత తిరిగి భూమి పైకి వస్తున్నప్పటికీ.. వచ్చాక తలెత్తే సమస్యలపై ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. దాన్ని ఊహించుకుంటేనే భయమేస్తోందని కూడా వ్యోమగాములు అన్నారు.
గ్రావిటీలో చాలా ఇబ్బంది ఉంటుందనీ... వీళ్లు 8 నెలలుగా గాలిలో తేలిన వీళ్లు.. భూమిపైకి రాగానే కూర్చోలేరు.. పడుకోలేరు.. నిలబడలేరు.. నడవలేరని అంటున్నారు. ఒక పిన్నీసుని కూడా ఎత్తడానికి చాలా ఒత్తిడి ఉంటుందనీ.. అదేదో డంబెల్ మోసినట్లు ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటి వరకూ తేలుతూనే గడిపారు కాబట్టీ గురుత్వాకర్షణ కలిగిన వాతావరణంలోకి వస్తే ఎన్నో సమస్యలు ఎదురవుతాయనీ.. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోవడానికి చాలా టైమ్ పట్టే అవకాశం ఉందని అంటున్నారు. ముఖ్యంగా శరీరమంతా ఏదో భారంగా అనిపిస్తుంది. రక్తనాళాలు, గుండె పనితీరులో కూడా ఇబ్బంది ఉంటుందనీ.. ఒక్కోసారి, గుండె ఆగిపోయే పరిస్థితి వస్తుందని వైద్యులు అంటున్నారు. ఈ పరిస్థితుల్లో వాళ్లు కొత్తగా నడకను నేర్చుకోవాల్సి ఉంటుందనీ.. చాలా పనుల్లో చిన్నపిల్లల్లా నేర్చుకోవాలని చెబుతున్నారు. ఇక, వీళ్లద్దరూ భూమికి చేరుకున్న తర్వాత... పరిణామాలు ఎలా ఉంటాయన్నది చూడాలి.

## రైతన్నతో కన్నీళ్లు పెట్టిస్తున్నారు

కార్డులు క్యూలో పెట్టిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోని రైతుల కన్నీళ్ల కడగండ్లను కాంగ్రెస్ సర్కార్ పునరావృతం చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో రైతే రాజుగా ఉన్న తెలంగాణలో రైతన్నను నట్టేట ముంచి, నడి రోడ్డు మీదకు తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని హరీశ్ రావు విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. యూరియా కోసం రైతులు మండుటెండల్లో తంటాలు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్ అని దగా చేసి, రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కంట నీరు పెట్టిస్తున్నరని అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## వికసిత భారత్ లక్ష్యం...


లోపభూయిష్ట విధానాలతో రాష్ట్ర ఆదాయానికి గండిపడింది, ప్రభుత్వ పన్నులను దారి మళ్లించడం ద్వారా 25 సంవత్సరాల భవిష్యత్తు ఆదాయాన్ని కోల్పోయాం, అధిక రుణ స్థాయి మరియు అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడం, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకం నిధుల మళ్లింపు, అన్ని ప్రాజెక్టులను స్తంభింపజేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం, ఇంధన రంగం విధ్వంసం, రూ.1.35 లక్షల కోట్ల మేర అప్పులున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, సూపర్ సిక్స్ నేర్చడానికి కృషి చేస్తోంది. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4,000లకు పెంచడం, 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్సిని ప్రకటించడం, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్ల కోసం మిషన్, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేసి స్థానిక పాలనను బలోపేతం చేశాం. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు, అమరావతి రాజధాని ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు హామీలను నెరవేర్చాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం.

**రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు**
భారీ పెట్టుబడుల కోసం గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ కంపెనీ, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బిపిసిఎల్, టిసిఎస్ వంటి పలు అంతర్జాతీయ దిగ్గజాలను ఆకర్షిస్తున్నాం. ఇప్పటి వరకు రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాం. 202425 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఏపీ ఆర్థిక వ్యవస్థ గత సంవత్సరం రూ.14.22 లక్షల కోట్ల నుంచి రూ.16 లక్షల కోట్లకు విస్తరించింది. ఇది 12.94% నామమాత్రపు వృద్ధి రేటు. గత ఏడాది తలసరి ఆదాయం రూ.2.37 లక్షల నుంచి రూ.2.68 లక్షలకు పెరిగింది. వ్యవసాయం, అనుబంధ రంగాలు 15.86 శాతం, పరిశ్రమలు 6.71 శాతం, సేవల రంగం 11.70 శాతం చొప్పున వృద్ధి చెందాయి.

**నాడు హైదరాబాద్ లో ఐటీ.. నేడు ఏపీలో ఏఐ విప్లవం**
రైతుల నుంచి విద్యార్థుల వరకు, మహిళల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరి అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం. 1995లోనే స్వయం సహాయక బృందాలను రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాల్లో కీలక భాగంగా చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి యావత్ దేశానికి చంద్రబాబు ఆదర్శంగా నిలిచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏటా సుమారు రూ.35,000 కోట్ల బ్యాంకు లింకేజీ పంపిణీతో 30 శాతం జాతీయ వాటాతో స్వయం సహాయక బృందాల బ్యాంకు లింకేజీ కార్యక్రమం కింద 99.66 శాతం రికవరీతో దేశంలోనే మొదటి స్థానంలో ఏపీ నిలిచింది. ఐటీ విప్లవానికి చంద్రబాబు నాంది పలికారు. గ్లోబల్ టెక్నాలజీ హబ్ గా హైదరాబాద్ పునాది వేసిన చంద్రబాబు ఇప్పుడు ఏపీలో ఐటీపై ఫోకస్ చేశారు. ఐటి నుండి కృత్రిమ మేధ (AI) వరకు పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధి కోసం కృత్రిమ మేధస్సును వినియోగిస్తోంది. నా ప్రభుత్వం పది సూత్రాలు స్వర్ణాంధ్ర @2047 సుభిక్ష భవిష్యత్తు కోసం మన దార్శనికతను నిర్వచించేలా 10 మార్గదర్శక సూత్రాలను రూపొందించింది.
i. పూర్తిగా పేదరికం నిర్మూలన.
ii. మానవ వనరుల అభివృద్ధి & జనాభా నియంత్రణ.
iii. నైపుణ్యం పెంపుదల మరియు ఉపాధికల్పన
iv. నీటి భద్రత, v. రైతుఅగ్రిటెక్
vi. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్
vii. వ్యయ నియంత్రణ, విద్యుత్ & ఇంధనం
viii. ఉత్పత్తి పరిపూర్ణత
ix. స్వచ్ఛాంధ్ర
x. విస్తృత సాంకేతికత ఏకీకరణ

**స్వర్ణాంధ్ర @ 2047**
వికసిత్ భారత్ దార్శనికతతో 'పీపుల్ ఫస్ట్' విధానంతో స్వర్ణాంధ్ర @2047 సాధించడానికి రోడ్ మ్యాప్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది. 15 శాతం + వృద్ధి రేటుపై ఫోకస్ చేసి 2047 నాటికి, 100 సంవత్సరాల స్వతంత్ర భారతదేశానికి గుర్తుగా రూ.58 లక్షల తలసరి ఆదాయంతో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి రాష్ట్రం కృషి చేస్తోంది.

## పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం



**జయభేరి, వరంగల్, ఫిబ్రవరి 24:**
తెలంగాణలో రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న కొందరు కేటుగాళ్లు వాటిని బీర్ల తయారీ కంపెనీలకు పంపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యాన్ని నేరుగా పంపితే, సోదాల్లో దొరికిపోతామని తెలివిగా వాటిని నూకలుగా మార్చుతున్నారు. అనంతరం తెలంగాణ సహా మహారాష్ట్ర, కర్ణాటకలోని బీర్ల తయారీ సంస్థలకు పంపిస్తున్నారు. దొడ్డు బియ్యంలో గంజి శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే, అది మిగతా పదార్థాలతో కలిసి త్వరగా పులుస్తుంది. దొడ్డు బియ్యం తక్కువ ధరకు కూడా దొరుకుతుండడంతో బెవరేజస్ సంస్థలు ఈ బియ్యాన్ని అధికంగా కొంటున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లోని రేషన్ బియ్యాన్ని రాత్రి సమయంలో నూకలుగా చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 225 ఇటువంటి కేసులు గత ఏడాది నమోదయ్యాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ ప్రతి ఏడాది దాదాపు 150 కేసులు నమోదవుతున్నాయి. ఇటువంటి పనులకు పాల్పడుతున్న వారిలో దళారులుగా ఉన్న వారిలో అత్యధికులు రౌడీషీటర్లే. మరోవైపు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోనూ ఇటువంటి తతంగమే నడుస్తోంది. బీర్ల కంపెనీలకు తరలించడం కోసం.. కొందరు దొడ్డు బియ్యాన్ని ఎలా సేకరిస్తున్నారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. రేషన్ నుంచి దొడ్డు బియ్యం అవసరం లేదని కొందరు లబ్ధిదారులు అనుకుంటారు. వారి నుంచి కిలోకు రూ.10 చొప్పున చెల్లించి కొంటున్నారు. వాటిని మిల్లర్లకు కిలోకు రూ.15 నుంచి రూ.18 చొప్పున అమ్ముతున్నారు. వాటిని మిల్లర్లు నూకలుగా చేయించి బెవరేజస్ కంపెనీలకు రూ.25 నుంచి రూ.35 మధ్య అమ్ముకుంటున్నారు.

# ఆరోగ్య తెలంగాణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- మిల్టేని బయోటెక్ ఆధ్వర్యంలో భారత్‌లో మొట్టమొదటి సెల్ & జీన్ థెరపీ కేంద్రం ప్రారంభం
- తెలంగాణ రాష్ట్రం నూతన ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుంది - జయేష్ రంజన్

**జయభేరి, ఫిబ్రవరి 24:**



ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకి వెళ్తుందని వాణిజ్య శాఖలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. సెల్ & జీన్ థెరపీ కేంద్రంతో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ మరింత బలోపేతం కానుందని మంత్రి అన్నారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న జీవసాంకేతిక రంగాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో మిల్టేని బయోటెక్ ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి సెల్ & జీన్ థెరపీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో వాణిజ్య శాఖలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ (చెన్నై) తాత్కాలిక కాన్సుల్ జనరల్ డాక్టర్ కాథ్రిన్ మిసెరా లాంగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జీవసైన్స్ పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా మారుతున్నదనడానికి ఇదే నిదర్శనమన్నారు. తెలంగాణను సెల్ & జీన్ థెరపీ, ఆధునిక బయోటెక్నాలజీ, ఆరోగ్య పరిష్కారాల్లో ప్రపంచ నాయకుడిగా అభివృద్ధి చేయాలనే మా లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. అనంతరం ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని జీవసైన్స్ పరిశోధన, ఆవిష్కరణల హబ్‌గా మరింత ముందుకు తీసుకెళ్లడంలో కీలక ఘట్టం అన్నారు. ఈ సహకారం మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు సెల్, జీన్ థెరపీ రంగంలో విప్లవాత్మక అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇది కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించనుందన్నారు. ఈ చర్య పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదం చేయడం ద్వారా తెలంగాణను జీవసైన్స్, బయోటెక్నాలజీ రంగాల్లో అగ్రగామిగా నిలుపుతుందని చెప్పారు. ఇక ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, చెన్నై తాత్కాలిక కాన్సుల్ జనరల్ డాక్టర్ కాథ్రిన్ మిసెరా లాంగ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎంఐటీసీ ప్రారంభం భారతదేశం జర్మనీల మధ్య బయోటెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో పెరుగుతున్న సహకారానికి నిదర్శనమన్నారు. ఈ ఆధునిక సదుపాయం సెల్ & జీన్ థెరపీ రంగంలో ప్రముఖ అవిష్కరణలకు దోహదం చేస్తుందన్నారు. దీంతో మెరుగైన ఆరోగ్య పరిరక్షణ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. జీవ సైన్స్ రంగంలో భారతదేశ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అనంతరం మిల్టేని బయోమెడిసిన్ మేనేజింగ్ డైరెక్టర్, బోర్డు సభ్యుడు డాక్టర్ టూన్ ఓవర్‌స్టైజన్స్ మాట్లాడుతూ ఇది సెల్ & జీన్ థెరపీ విప్లవాన్ని వేగవంతం చేసే కీలకమైన ముందడుగు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రోగుల జీవితాలను మార్చడం కోసం కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కేంద్రం వైద్య పరిశోధనను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా.. సెల్ & జీన్ థెరపీ పరిష్కారాలను మరింత బలంగా అందించడానికి తీసుకున్న మరో గొప్ప నిర్ణయం అన్నారు.

ఇక మిల్టేని బయోటెక్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, బోర్డు సభ్యుడు డాక్టర్ బోరిస్ స్టోఫెల్ మాట్లాడుతూ జీవసాంకేతిక పరిశోధనలో ముందడుగు వేసేందుకు, పరిమిత చికిత్సా అవకాశాలు ఉన్న వ్యాధులకు కొత్త థెరపీలను అభివృద్ధి చేయడంలో శాస్త్రవేత్తలు, వైద్యులు, పరిశ్రమ నిపుణులతో సమష్టిగా పని చేయడానికి దోహదం చేస్తుందన్నారు. పరిశోధకులు, వైద్య నిపుణులకు అవసరమైన సాధనాలు, నైపుణ్యాన్ని అందించేందుకు ఇది ఒక ముఖ్యమైన వేదిక అవుతుందన్నారు. అనంతరం మిల్టేని బయోటెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ప్రియా హింగోరానీ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి సెల్ & జీన్ థెరపీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించడం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నామన్నారు. బయోటెక్నాలజీ & జీవసైన్స్ రంగంలో హైదరాబాద్ ఒక ప్రధాన హబ్‌గా ఎదుగుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పరిశోధకులు, వైద్య నిపుణులకు ప్రపంచ స్థాయి సాధనాలు, నైపుణ్యాన్ని అందించడంతో పాటు సెల్, జీన్ థెరపీ రంగంలో ఆవిష్కరణలకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. 35 ఏళ్లకు పైగా బయోటెక్నాలజీ పరిశోధనలో ముందున్న మిల్టేని బయోటెక్.. సెల్ & జీన్ థెరపీ రంగంలో విప్లవాత్మక పరిష్కారాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్ తదితరులు పాల్గొన్నారు. జీనోమ్ వ్యాలీలో 1,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో స్థాపించబడిన మిల్టేని ఇన్నోవేషన్ & టెక్నాలజీ సెంటర్ (ఎంఐటీసీ), సెల్ & జీన్ థెరపీ అభివృద్ధిని వేగవంతం చేయడానికి రూపొందించబడింది. ఇది నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు నిపుణుల అనుభవాన్ని, ఉత్తమ విధానాలను, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏకీకృతంగా ఉపయోగించనుంది. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధులను ఎదుర్కోవడంలో ఇది సహాయపడుతుంది. ఈ సదుపాయంలో అత్యాధునిక ఎంఏసీఎస్ ఉపకరణాల ప్రదర్శన కేంద్రం, థెరపీ అభివృద్ధి & తయారీ కోసం క్లినిఎంఏసీఎస్ ప్రాడిగి ప్లాట్‌ఫారమ్, ఇంటరాక్టివ్ శిక్షణ అవకాశాలు ఉన్నాయి. ఇది ఒక సమిష్టి సహకార కేంద్రంగా పని చేస్తూ.. ఇమ్యూనాలజీ, స్టెమ్ సెల్ బయోలాజీ, క్యాన్సర్ తదితర ముఖ్య రంగాలలో సెమినార్లు, వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

- జిల్లా అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహిస్తున్నాం
- 163 BNSS-2023 సెక్షన్ అమలు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 24 :**

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు 40, లొకేషన్లు 23, టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 27, లొకేషన్లు 27. మొత్తం పోలింగ్ స్టేషన్లు 67 అన్ని పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేయడం జరిగింది. పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగింది. రూట్ మొబైల్స్ 08, స్ట్రైకింగ్ ఫోర్స్ 24, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 03, ఎఫ్ఎస్టి, వివిస్టి టీమ్స్ 45, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఏసీపీలు 03, సిఐలు 10, ఎస్ఐలు 27, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 67, కానిస్టేబుళ్లు 312, మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 419 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, సిఐలు సర్కిల్ పరిధిలో ఏసీపీలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని కమిషనర్ తెలిపారు.

**163 BNSS-2023 సెక్షన్ అమలు**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27022024 నాడు ఉన్నందున. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు గాను, ఈనెల 25022025 సాయంత్రం 4:00 గంటల నుండి 2802 2025 ఉదయం 8:00 గంటల వరకు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల చుట్టూ 163 BNSS 2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినారు.
1 పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల చుట్టూ 163 BNSS సెక్షన్ అమలులో ఉంది. 2 ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు.. 3 పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు ప్రదర్శించవద్దు. 4 మైకులు లౌడ్ స్పీకర్లు వాడరాదు పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదు.
6 ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. పోలీస్ కమిషనర్ తెలిపారు. పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 2012 - 14 సంవత్సరం విద్యార్థుల అపూర్వ కలయిక
- ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న అధ్యాపకులు, విద్యార్థులు

**జయభేరి, ఫిబ్రవరి 24:**



శామీర్ పేటలోని (పూర్వ) కేఎల్ ఆర్ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 2012 14 విద్యా సంవత్సరంలో చదువుకున్న ఎంపీసీ, బైపిసి, విద్యార్థిని, విద్యార్థులు మరపురాని తీపి జ్ఞాపకాలు అనే పేరుతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆనాటి అధ్యాపక బృందం హాజరై విద్యార్థులతో కలిసి సందడి చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో గల అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు ప్రసంగించారు.
మాజీ ఎమ్మెల్యే కే ఎల్ ఆర్ ఈ నూతన కళాశాల భవనం నిర్మించి ప్రారంభించారని, అదేవిధంగా ఆయన చేతుల మీదుగా అబ్దుల్ కలామ్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించారని గుర్తుచేశారు. ఇక లీడ్ ఇండియా ను ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.
మన జననం ఒక సాధారణమైనది కావచ్చు కానీ మన మరణం మాత్రం ఒక చరిత్ర సృష్టించేదిగా ఉండాలంటూ పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పదవ తరగతి వరకు స్కూల్లో చదువుకొని తరువాత రెక్కలు వచ్చిన పక్షుల ఇంటర్ కళాశాలలో చేరి ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులు వ్యసనాల బాట పట్టి చెడు అలవాట్లతో, వయస్సు ప్రభావం వల్ల విద్య, భవిష్యత్తు మీద ఏకాగ్రత చేయలేక భవిష్యత్తును అంధకారంలో పడవేసుకుంటున్నారని, వారికి ఉన్నటువంటి 'లీడ్ ఇండియా' ప్రేరణ కార్యక్రమాలు లేనందున ప్రస్తుత యువత పెడదారి పడుతుందని అన్నారు, ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు చదువు మీద ఏకాగ్రత చేయాలని తెలపడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ కె ఎల్ ఆర్ కళాశాలతో తమకు ఉన్న అనుభవాలను పంచుకున్నారు.
అప్పటి కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ రామరాజు మాట్లాడుతూ, అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న కిచ్చన్న లక్ష్మారెడ్డి తో తనకున్న అనుభవాన్ని, తనపై ఉన్న బాధ్యతను తనపై ఉంచిన నమ్మకాన్ని గుర్తు చేసుకున్నారు. జీవితంలో జ్ఞానాన్ని పొందడం కోసం ప్రతి రోజూ ఒకటి చదవాలని కోర్సులు చేయాలని, చిన్న చిన్న లక్ష్యాలతో పెద్ద లక్ష్యాన్ని చేరుకోవాలని, అదేవిధంగా ప్రస్తుత యువత చెడు దారి పెట్టకుండా ఒక గమ్యం వైపు ప్రయాణించేలా తమ సహాయ సహకారాలు అందిస్తూ సూచనలు ఇవ్వాలని తెలిపారు.
అప్పటి తెలుగు అధ్యాపకుడు శివప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ వారితో ఉన్న అనుభవాన్ని పంచుకున్నాడు, తాను లీడ్ ఇండియా సైనికుడిగా మొదలై తెలుగు అధ్యాపకుడిగా ఉన్నానని, అబ్దుల్ కలాం గారిని కలవడం, లీడ్ ఇండియా, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారితో, శ్రీనివాస్ రెడ్డి గారితో తన అనుబంధాన్ని పంచుకున్నాడు.
జువాలజీ లెక్చరర్ యాదగిరి మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, కె ఎల్ ఆర్ కళాశాలలో బోధించడం వల్ల సబ్జెక్టును అర్థం చేసుకోవడం జరిగిందని దానివల్లనే తాను గవర్నమెంట్ అధ్యాపకున్ని అయ్యానని, తన లాగానే ప్రతి ఒక్కరూ మొక్కుబడిగా కాకుండా ప్రతి విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడు మహేందర్ మాట్లాడుతూ, తన చదువు పూర్తయిన తర్వాత కే ఎల్ ఆర్ కళాశాలలో చేరానని అక్కడే తనకు గుర్తింపు వచ్చిందని, జీవితంలో ఏదైనా సాధించాలంటే అది మన మనసులో ఉండాలని, మంచి ఆలోచన కలిగి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, జీవితం సాఫీగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అధ్యాపకుల సహాయ సహకారాలు ఎప్పటికీ తమకు ఉంటాయని అప్పటి విద్యార్థులందరూ కలిసిఉంటూ కష్టసుఖాలను పంచుకుంటూ ఇలాగే కలిసి ఉండాలని ఆకాంక్షించారు. అంతకుముందు సాయినాథ్ ప్రదర్శించిన నృత్యం అందరినీ అలరించింది.

## పెండింగ్ పనుల కోసం స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ ఫాంహౌజ్ వీడాలి

- గజ్వేల్ కు...రూ 5 కోట్లు మంజూరు
- సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత
- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 24 :**



గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు మంజూరీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తునికి కాల్సాలో సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ నిధులను వివిధ గ్రామాలలోని సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. కాగా నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండగా, ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన పనుల ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టం చేశారు.
అయితే స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు పొందుతున్నప్పటికీ నియోజకవర్గాన్ని, ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోతుండడం దురదృష్టకరమని నిలదీశారు. ముఖ్యంగా ఆయన హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిన అవసరం ఉందని అన్నారు. గజ్వేల్ లోని పెండింగ్ పనులను ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని, మూడు సార్లు గెలిపించిన ఇక్కడి ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ బయటకు రావాలని వివరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, యూత్ అధ్యక్షులు పంజాల సాయి కిరణ్ గౌడ్, నాయకులు విద్యాకుమార్, శ్రీరాం నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఓంకార్, నందు, కొండగళ్ల గణేష్, భరత్ గౌడ్, బాబా, రామ్ రెడ్డి, బొడ్డు వెంకటేష్, గణేష్, రాజశేఖర్ రెడ్డి, మహేందర్ గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

**జయభేరి, దేవరకొండ :**

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురామ్ నాయక్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం లంబాడి సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవీ బాధ్యతలు ఇచ్చి వారి గౌరవానికి తోడ్పడాలని తెలిపారు సోమవారం నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆయన తెలిపారు లంబాడి సామాజిక వర్గంలో ఆయనను మించిన నాయకుడు మరొకరు లేరని ఆయన తెలంగాణ ఉద్యమం కోసం కృషి చేశారని అదేవిధంగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేశారని గతంలోనూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కాన్షిరామ్ తో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు ఎప్పుడు ఉద్యమాల్లో ఉండే వ్యక్తికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఉంటే మా గిరిజనుల బతుకులు కూడా మారవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు రాములు నాయక్ మూడు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవీకాలం ఉండంగానే పదవిని సైతం త్యాగం చేసి బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలనకు , వ్యతిరేకంగా పోరాటం చేసి పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరినారు అలాంటి డైనమిక్ లీడర్ అలాంటి ధైర్యవంతుడు గిరిజనులకు ఎంతైనా అవసరం అలాగే కాంగ్రెస్ పార్టీకి కూడా అవసరమని భావిస్తూ ఇలాంటి వారికి పదవిని ఇచ్చి సత్కరించాలని ప్రభుత్వానికి లంబాడీల, బంజారాల తరపున యువకులు మేధావులు మహిళలు అందరి తరపున ప్రత్యేకంగా కోరుకుంటున్నారు.


## జాతీయ స్థాయి కరాటే పోటీలలో దేవరకొండ విద్యార్థుల ప్రతిభ




**జయభేరి, దేవరకొండ :**

జపాన్ కరాటే అసోసియేషన్ ఎస్ ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ ఆధ్వర్యంలో షాటోకన్ తెలంగాణ స్టేట్ వారియర్ కప్ ఛాంపియన్షిప్ ఆదివారం ఫిబ్రవరి 23 న నల్గొండ లో జరగడం జరిగింది.దేవరకొండ నుండి మాస్టర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోటీలో పాల్గొని వివిధ విభాగలాలో గెలుపొందిన విద్యార్థులను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ వారిని అభినందించి ప్రశంస పత్రాలు వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. వారిని ఉద్దేశిస్తూ కరాటే ఆత్మరక్షణ, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని ప్రతి తల్లితండ్రులు వారి పిల్లలను చిన్నపటి నుండి క్రీడాలను ప్రోత్సహించాలని మాట్లాడడం జరిగింది. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందజేసిన,చేసిన పొట్ట విజయ్ కుమార్ కు మాస్టర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్స్ గెలుపొందిన వారు j. సమన్వి V. విరాంక్ N.అనంత భవిష్ V. సాత్విక్ B. శ్రేష్ట A. దేవాన్ష్ దినేష్ D. జ్ఞానేశ్వర్ p అంజి A చరణ్ M రాజ్ కుమార్.అనుష్క విఘ్నేశ్వరి అనూష, అంజలి,సింధు, సన గౌరీ ప్రియ ద్వితీయ స్థానంలో గెలుపొందిన వారు, వెన్నెల,దీక్షిత, తన్య శ్రీ, అక్షయ,సిరి చందన, ప్రశాంతి,k రాజేశ్వరి తృతీయ స్థానంలో గెలుపొందిన వారు, p.ఉమావతి, శరణ్య, అఖిల, నందిని, అశ్విని, గౌతమి, రచిత, షర్మిల, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్ , ముత్యాల సర్వయ్య ,కిన్నర హరికృష్ణ,దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు NVT, మొయిన్ పాషా , మురళి కృష్ణ, ఇమ్రాన్, దయాకర్, తిరుపతి, మని, అసోసియేషన్ మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగమంతుల స్వామి జాతరకు 15 వేల రూపాయలు విరాళం



**జయభేరి, పెద్ద అడిశర్లపల్లి :**

గ్రామంలో శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం జాతర సందర్భంగ జాతరకు సంబంధించిన విరాళాల కోసం మాజీ సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్ యాదవ్, కంటెస్టెడ్ ఎంపీటీసీ బొలిగొర్ల కొండల్ యాదవ్ సమక్షంలో కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పదిహేను వేల రూపాయల వారికి విరాళం ఇవ్వడం జరిగింది. జాతరకు విరాళం ప్రకటించినందుకు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డిని శాలువాతో సన్మానం చేసినారు. వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డిని ఏ అవసరానికి అడిగిన తన వంతు సహాయం చేస్తుంటాడని తెలియజేసినారు.

## శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు శుభవార్త




**జయభేరి, దేవరకొండ :**

ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం పుణ్య క్షేత్రానికి ఈనెల 25 నుంచి 27 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 25వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ వరకు దేవరకొండ బస్ స్టేషన్ నుంచి బస్సులు నడుస్తాయని, డిపో పరిధిలోని ప్రయాణికులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేవరకొండ నుంచి శ్రీశైలానికి పెద్దలకు రూ.400, పిల్లలకు రూ. 210 చార్జీలు ఉంటాయని తెలిపారు. ఈ బస్సుల్లో మహాలక్ష్మి పథకం మన రాష్ట్ర సరిహద్దు పాతాళగంగ వరకు వర్తిస్తుందని తెలిపారు.

# విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని సీఎంకు నివేదిస్తాం

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**జయభేరి, ఫిబ్రవరి 24 :**



రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి కమిషన్ తరపున నివేదిక అందజేస్తామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారంనాడు బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) అధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రభత్వ విద్య పరిరక్షణకు ఉద్యమించాలని పిలు పునిచ్చారయ.డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ ద్వారా విద్యా హక్కు కల్పించకపోతె దళితులు చదువుకు దూరమయ్యావారన్నారు.ప్రొఫెసర్ కె.లక్ష్మి నారయణ మాట్లాడుతు మనువాద భావాజాలంవల్లనె విద్యకు బడ్జెట్ కేటాయించకుండా దళితులను విద్యకయ దూరం చేసె కుట్ర చెస్తున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పది వేల పాఠశాలలను మూసివేతకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.

యంవి ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి ఆర్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామి ప్రకారం 15 శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు. నాణ్యమైన విద్యను అందించాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు 24, 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని చెప్పారు. అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో, సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన, సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు.

ముఖ్యమంత్రికి విద్యార్థులు తల్లిదండ్రులు పోస్ట్ కార్డు రాసి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాము బాబు నాయక్, పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు నాగరాజు, అనిల్, హరిష్, హైకోర్టు న్యాయవాదుల సాధిక్, దివాకర్, వివిధ సంఘాల నాయకులు మెట్ల శంకర్ మామిడి నారయణ, నర్సింగరావు, జనార్దన్, రఘునందన్, పులి కల్పన సువర్ణ, బాగ్య చుంచు రాజేందర్, దాసరి ఎగొండ, దుబాషి సంజీవ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఒకే కాన్పులో ముగ్గురు జననం

- గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అరుదైన ఘటన
- ఒకే కాన్పు లో ఇద్దరు మగ శిశువులు..ఒక ఆడ శిశువు

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 24 :**

గజ్వేల్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఓ మహిళ సోమవారం ఒకే కాన్పులో ముగ్గురు చిన్నారులకు జన్మనిచ్చింది. గజ్వేల్ నియోజకవర్గం లోని ములుగు మండలంలోని అడవి మసీదు గ్రామానికి చెందిన నర్సింలు, నాగరత్న దంపతులకు పెళ్ళైన ఏడు సంవత్సరాలకు గర్భం దాల్చింది. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం మొదటి కాన్పులోనే ముగ్గురు పిల్లలు (ఇద్దరు మగ, ఒక ఆడబిడ్డ)లకు జన్మనివ్వడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఆర్ఎంఓ డాక్టర్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, తమ ఆసుపత్రిలో మహిళకు జరిగిన కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్ మంజుల, డాక్టర్ త్రివేణి అనస్థీషియా సుశీల, అఫ్రోజ్, ఓటీ సిబ్బందిని అభినందించారు.

# వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు గజ్వేల్ లో తావు లేకుండా చేయండి..?

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ గుత్త అమిత్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 24 :**

గజ్వేల్ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ గుత్త అమిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు. అనంతరం గుత్త అమిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శులు నాయిని యాదగిరి ,గోపాలరావు అడ్వకేట్ ,గజ్వేల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు మొనగారి రాజు,ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా ,కాలకల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి ,జగదేపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంగారు రెడ్డి, తీగుల్ ప్రవీణ్ గుప్తా, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ములుగు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, మల్లేశం, బాబు, రవి, కాలకల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగరాజు, నర్సింలు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో పేలిన గ్యాస్ సిలెండర్

- పోతాయిపల్లిలో తప్పిన ప్రమాదం
- మంటలను అదుపు చేసిన స్థానికులు



**జయభేరి, ఫిబ్రవరి 24:**

ప్రమాదవశాత్తూ గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా పోతాయిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తీగుళ్ళ గోపాల్ ఇంట్లో రెంట్ కి ఉంటున్న ముగ్గురు బీహార్ రాష్ట్రానికి చెందిన వారు నివాసం ఉంటున్నారు. అయితే సాయంత్రం సమయంలో టీ పెట్టడానికి గ్యాస్ స్టవ్ ముట్టించగా ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన వారు మంటలను అదుపు చేశారు. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# మరో 30 ఏళ్లు రాజకీయాలు చేస్తా..

**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 24:**

అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ప్రారంభమైన వెంటనే వాకౌట్ చేసి వెళ్లిపోయారు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. తర్వాత వైసీపీ కార్యాలయంలో వారితో మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లకపోయినా తాను మరో 30 ఏళ్ల రాజకీయాల్లో ఉంటానన్నారు. వైసీపీ లేకుండానే టీడీపీ అసెంబ్లీని నిర్వహించాలని అనుకుంటోందని అందుకే ప్రతిపక్ష నేత హోదా ఇవ్వడం లేదని జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అందుకే ప్రజాక్షేత్రంలో అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. మనం యుద్ధరంగంలో ఉన్నామని .. ప్రజాసమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలన్నారు. చిత్తశుద్ధితో ప్రజల తరపున పోరాటం చేస్తే గెలుపు సాధించినట్లేనన్నారు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జగన్ సూచించారు. ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానన్నారు. ప్రతిపక్షంగా మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇది మంచి అవకాశమన్నారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు ఏడాది గడిచిపోయిందని.. అప్పుడే ఎన్నికలు అంటున్నారని జగన్ నేతల్ని ఉత్సాహరిచే ప్రయత్నం చేశారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని అదే జరిగితే ఎన్నికలు మరింతముందుగా వస్తాయని అన్నారు. 2028 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగవచ్చని జగన్ సూచించారు. రాజకీయాల్లో మనం విలువలు విశ్వసనీయత పాటిస్తున్నాం కాబట్టి ఎన్నో క్లిష్ట పరిస్థితుల్ని అధిగమించామన్నారు. ప్రతిపక్ష హోదా విషయంపై అధికార పార్టీ వైఖరిని తేటతెల్లం చేసేందుకే అసెంబ్లీకి వెళ్లామని .. ప్రతి పక్ష హోదా హక్కుగా మనకు ఇవ్వాల్సి వస్తుందని జగన్ ఎమ్మెల్యేలకు చెప్పారు. సభా నాయకుడితో దాదాపుగా సమాన సమయం ఇవ్వాలి. అందుకే ప్రతిపక్ష నేత హోదా ఇవ్వడం లేదన్నారు. తాను ఏ అంశంపై మాట్లాడినా నిందలు, దూషణలకు దూరమని .. అన్నీ ఆధారాలు, రుజువులతోమే మాట్లాడతానన్నారు. కౌన్సిల్ లో మెజార్టీ ఉంది కాబట్టి ఉపయోగించుకోవాలని జగన్ బొత్స సత్యనారాయణకు సూచించారు. జగన్ మంగళవారం పులివెందుల వెళ్తారు. అక్కడ ఓ రోజు ప్రజాదర్బార్ నర్వహించి .. గురువారం కొన్ని ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొని ఆ తర్వాత బెంగళూరు వెళ్లిపోతారు.

# ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- దాతల సహకారంతో.. వర్గల్ క్షేత్ర అభివృద్ధి మరింత వేగవంతం
- క్షేత్రం వద్ద ప్రతినిత్యం నెలకొంటున్న పండగ వాతావరణం
- క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి

**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 24 :**



ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ఉన్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. క్షేత్రం వద్ద శ్రీ వసంత పంచమి మహోత్సవ వేడుకల విజయవంతం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కంచి పీఠం నేతృత్వంలో వర్గల్ క్షేత్రాన్ని గొప్ప ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం కాగా, ఇందుకు అన్ని వర్గాల సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రశాంత, ఆహ్లాద వాతావరణం నెలకొన్న శంభుగిరి కొండలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు కొలువైందని, ప్రతినిత్యం వేలాదిమంది భక్తులతో ఆలలారుతోందని అన్నారు. మూడు దశాబ్దాలుగా ఆలయ సముదాయంలో నిర్వహిస్తున్న వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పండగ వాతావరణం నెలకొంటుండగా, క్షేత్రం వద్ద నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాలు, శ్రీ వసంత పంచమి, శ్రీ శని త్రయోదశి మహోత్సవం, మూల నక్షత్ర వేడుకలు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రం, శ్రీ సుబ్రహ్మణ్య ఆలయం, శ్రీ చంద్రమౌళీశ్వర క్షేత్రం వద్ద వైభవోపేతంగా వేడుకలను కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్ర నిర్మాణానికి వాసు గ్రూప్స్ చైర్మన్ బెజుగం శ్రీనివాస్ గుప్త సంపూర్ణ సహకారం అందించగా, అలాగే శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారికి నాగాభరణం అందించగా, నూతనంగా నిర్మించ తలపెట్టిన అన్న ప్రసాద వితరణ సంస్థ ఏర్పాటుకు విరాళం అందించినట్లు సిద్ధాంతి చంద్రశేఖర శర్మ వివరించారు.

# ఘనంగా విశ్వభారతి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- విద్యతోనే బంగారు భవిష్యత్తు.. భారతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్..

**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 24 :**



మండల పరిధిలోని వర్గల్ లో విశ్వభారతి హై స్కూల్ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ పాల్గొన్నారు.అనంతరం సైనా నెహ్వాల్ మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకోవాలని సైనా ఇంకా సలహా ఇచ్చింది. "మనం ఏదైనా చేయగలం, ప్రతిదీ సాధ్యమే. నేను గెలవడానికి ఇష్టపడతాను, మరియు మనం గెలవాలనుకుంటేనే గెలుస్తాం కాబట్టి నేను దాని కోసం కష్టపడి పనిచేస్తాను" అని ఆమె చెప్పుకొచ్చారు..ఈ సందర్భంగా విబిహెచ్ఎస్ చైర్మన్ లీలాధర్, మెంబర్స్ రామలింగం, వాసుదేవ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థిని,విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ, వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో పాఠశాలను కొనసాగిస్తూ పలువురి మన్ననలు పొందుతుడటం, పాఠశాల యాజమాన్యం సిబ్బందికి అభినందనలు తెలిపారు. అలాగే విద్యాలయం అప్పటి నుండి దినదిన అభివృద్ధి చెందుతూ ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా సుజాత, ఉజ్వల,లక్ష్మి నర్సయ్యను అలాగే చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో విశ్వభారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ సత్యం,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# మహిళల బలోపేతం చేయడానికి హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్

**జయభేరి, కోహెడ:**

స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేయడానికి హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టరు ఎం. మను చౌదరి తెలిపారు. కోహెడ మండలంలోని సముద్రాల గ్రామ రైతు వేదికకు సమీపంలో సుమారు 11 ఎకరాల భూ విస్తీర్ణంలో హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటు కొరకు ముందస్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హైదరాబాదులోని ఐటీ హబ్ కొన్ని స్టార్టప్ కంపెనీలు హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్కులో పలు యూనిట్లలో ఇక్కడ స్థాపించి స్థానిక ఎస్ హెచ్ జి మహిళలకి ఉపాధి అందించనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ నిర్మాణ పనులు ఐటీ హబ్ ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ వారి అధ్వర్యంలోలో అతి త్వరలో నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఈ పార్క్ లో జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్, పేపర్ ప్లేట్స్, ప్లాస్టిక్ వేస్ట్ తో టైల్స్ ఇటుకల తయారీ, ప్లాస్టిక్ రహిత వాటర్ బాటిల్ తయారీ ఇతరత్రా పరిశ్రమలు నెలకొల్పి స్థానిక ఎస్ ఎచ్ జి మహిళలకి ఉపాధి అందించడంతో పాటు తయారీ వస్తువులకు వ్యాపార లావాదేవిలు సైతం చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పార్క్ కోసం విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళిక రూపొందించి ఎస్టిమేట్ ప్రిపేర్ చేసి కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ ఏ ఈ కి తెలిపారు. నీటి కొరకు బోరు బావులు తవ్వించాలని నీటి పడని ఎడల మిషన్ భగీరథ పైప్ లైన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కాగానే భూమి పూజ చేసి పార్క్ పనులు మొదలు పెట్టాలని సూచించారు. భూ సమస్యలు ఎదురైతే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, అడిషనల్ డిఆర్డిఓ మదుసుదన్, ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ ప్రతినిధి అక్షయ్, తహశీల్దార్ సురేఖ, ఆర్ఐ. సురేందర్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వాతావరణ మార్పులతో డెంగ్యూ ముప్పు

- వాతావరణ మార్పులకు, డెంగీ కేసుల పెరుగుదలకు మధ్య దగ్గరి సంబంధం
- పుణె లోని భారత ఉష్ణమండల వాతావరణ పరిశోధన సంస్థ వెల్లడి

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 24 :**

సాధారణంగా భారీ వర్షాలు కురిస్తే (వారంలో 150 మి.మీ కంటే ఎక్కువ) వరదల ప్రభావంతో దోమల గుడ్లు, లార్వా కొట్టుకుపోయి డెంగ్యూ కారక వ్యాప్తి తగ్గిపోవడం సహజం. అయితే వానపడడం, విరామం ఇవ్వడం, మళ్లీ కురవడం, తిరిగి ఆగిపోవడం, ఈ రుతుపవన మార్పులు డెంగీ దోమల వృద్ధికి దోహదపడుతున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 27 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు, మధ్యస్థ వర్షాలు, తేమ 60 నుంచి 78 శాతం నమోదవడం డెంగీ కేసులు అధికం కావడానికి కారణమవుతున్నాయి. జూన్ సెప్టెంబర్ మధ్య ఇలాంటి వాతావరణం ఏర్పడుతుండడంతో డెంగీ కేసులు భారీగా పెరిగే పరిస్థితి ఏర్పడుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. వాతావరణ మార్పులకు, డెంగీ కేసుల పెరుగుదలకు మధ్య దగ్గరి సంబంధం ఉందని పుణె లోని భారత ఉష్ణమండల వాతావరణ పరిశోధన సంస్థ (ఐఐటీఎం) వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో మూడోవంతు భారత్ లోనే ఉండడం ఆందోళన కలిగిస్తోంది. పుణెలో ఉష్ణోగ్రతల ఆధారంగా నిర్వహించిన అధ్యయనంలో అనేక విశేషాలు వెలువడ్డాయి. ఒక వారంలో 150 మిమీ వరకు మితంగా వర్షాలు కురిసినప్పుడు డెంగీ కేసులు పెరుగుతుండడాన్ని పరిశోధకులు గుర్తించారు. పుణెలో వర్షాకాలంలో సగటు ఉష్ణోగ్రత 27 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండటం డెంగీ దోమల వ్యాప్తికి అనుకూలమవుతోంది. దేశంలో ప్రజారోగ్య విభాగాలు నివేదించే కేసుల కన్నా వాస్తవ కేసుల సంఖ్య 282 రెట్లు అధికంగా ఉందని పరిశోధకులు తెలుసుకున్నారు. అందుకని డెంగీ ప్రాబల్యాన్ని రెండు నెలల ముందుగా గుర్తించడానికి కేసులను, మరణాలను తగ్గించడానికి స్థానిక సంస్థలు, ఆరోగ్యశాఖ ముందస్తుగా సన్నద్ధం కావడానికి, ఆ మేరకు ప్రణాళికలు రూపకల్పనకు ఈ అధ్యయనం దోహదపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. గత రెండు దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా డెంగ్యూ వ్యాప్తి ఎక్కువగానే పెరిగింది. 2000 నుంచి 2019 వరకు 5,00,000 నుంచి 50,00,000 వరకు కేసుల సంఖ్యలో పది రెట్లు పెరుగుదల కనిపించిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. 2019 సంవత్సరంలో 129 దేశాల్లో డెంగ్యూ కేసులు వ్యాపించాయి. కొవిడ్ మహమ్మారి వ్యాపించిన సమయంలో ఈ కేసుల నమోదు సరిగ్గా కాకపోయినప్పటికీ, 2023 నుంచి ఈ కేసులు అనూహ్యంగా పెరుగుతూనే ఉన్నాయి. 80 కి పైగా దేశాల్లో 5 మిలియన్ల కన్నా ఎక్కువ కేసులు నమోదై, 5000 కంటే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 లో డెంగ్యూ కేసులకు అత్యంత ప్రభావితమైన దేశాల్లో బుర్కినాఫాసో ఒకటి. అమెరికాలో 2023 జనవరి 1 నుంచి 2023 డిసెంబర్ 11 వరకు మొత్తం 4.1 మిలియన్ డెంగ్యూ కేసులు నమోదు కాగా, 2049 మంది చనిపోయారు. దక్షిణ అమెరికా, మెక్సికో, ఆగ్నేయాసియాలోని పది దేశాల్లో డెంగ్యూ స్థానికంగా పాతుకుపోయింది. 2023లో బంగ్లాదేశ్, థాయ్‌లాండ్ తోసహా అనేక దేశాల్లో డెంగ్యూకేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణమండల వాతావరణంలో పట్టణ ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు వ్యాపిస్తున్నాయి. ఈ డెంగ్యూ వ్యాప్తికి కారణమైన ఈడెన్ దోమలను నాశనం చేయడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇంటెగ్రేటెడ్ వెక్టర్ మేనేజ్‌మెంట్ (ఐవిఎం)ను ప్రోత్సహిస్తోంది. తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులు, ఉక్కిరిబిక్కిరిగా శ్వాసతీసుకోవడం, చిగుళ్లు, లేదా ముక్కు నుంచి రక్తస్రావం, అలసట, విశ్రాంతి లేకపోవడం, వాంతి లేదా మలం లోంచి రక్తం చిమ్మడం, అధిక దాహం, శరీరం చల్లబడి రంగుమారడం ఇవన్నీ డెంగ్యూ లక్షణాలుగా వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత అధ్యయనాల ప్రకారం రానున్న జూన్ సెప్టెంబర్ మధ్య కాలంలో డెంగ్యూ వ్యాపించే అవకాశాలు ఉన్నందున ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్చిపోకుండా పారిశుద్ధం, పరిశుభ్రత చక్కగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రభుత్వ భూములకు రెక్కలు



- గద్దల్లా తన్నుకుపోతున్న అక్రమార్కులు
- ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాల జోరు.. కనిపించని అధికారుల జాడ..?
- అక్రమార్కులకు అండగా మేడిపల్లి రెవెన్యూ అధికారులు
- రెవిన్యూ అధికారుల నిర్వాకం.. ప్రభుత్వ భూమి మాయం..
- ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారలే...?
- ప్రభుత్వ భూములలో నిర్మాణాలు జరిగితే మీకేంటి..
- ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికాలదే :మేడ్చల్ జిల్లా కలెక్టర్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత అధికారులు తప్పకుండా తీసుకోని,ఎక్కడ కూడా ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, తహశీల్దార్లుకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.కాని మేడిపల్లి మండల తహశీల్దార్ మాత్రం కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ... కబ్జా దారులను ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా మేడిపల్లి మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోతోంది.ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారు.ఈ భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నా అవేమీ పట్టనట్లు నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం,అధికారుల చేతివాటంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందనే విమర్శలు వస్తున్నాయి.ఈ మధ్య కాలంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది.ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేస్తున్నారు.అమాయక ప్రజలను మోసం చేస్తూ విక్రయిస్తున్నారు.అసలు ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ శాఖ అధికారులది కాదా... అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ తెలిసినా కూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నారా... అని ఆశ్చర్యపోతున్నారు. ముడుపులు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ వారి పని తీరు పై లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొందరు బడా బాబులు,నాయకులతో రెవిన్యూ అధికారులు చేతులు కలిపే ఈ తంతు నడిపిస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.

✍ జయభేరి, మేడిపల్లి ఫిబ్రవరి 24:

**ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ అధికారులు పనిచేస్తారనే మాట కంటి చూపు మేరలో కనిపించడం కష్టంగా మారిపోయింది.రాజకీయ ప్రభావం,ఒత్తిళ్లతో అధికారులు పనిచేయడం పరిపాటిగా మారింది.అధికార పార్టీ నేతల ఆగడాలు షూరువైనట్లు కనిపిస్తున్నది.ప్రభుత్వ భూములు ఎవరైనా కబ్జా చేస్తే వేంటనే పోలీసు బలగాలతో సంబంధిత ప్రదేశంలో భూమి అని సూచించేలా బోర్డుతో పాటు కంచె ఏర్పాటు చేయాలని తహశీల్దార్లుకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.మేడిపల్లి మండలో బోడుప్పల్ కార్పొరేషన్ కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు,ప్రజాప్రతినిధుల అండతో దర్జాగా కబ్జా చేస్తున్నారు. కబ్జా దారులకు కైంకర్యం అవుతున్నాయి.**

ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా అడ్డుకట్ట వేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పుతున్నప్పటికి భూ ఆక్రమణలు అగకపోవడం గమనార్హం. కేసులు నమోదు చేయడంతోనే తమ పనిపోయినట్లుగా అధికారులు భావిస్తుండటంతో భూ కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారు.ఎక్కడైనా ప్రభుత్వ స్థలం ఖాళీగా కన్పిస్తే అక్కడ వాలిపోతున్నారు. కబ్జాదారులకు కబ్జాలకు పాల్పడుతుంటే రెవెన్యూ సిబ్బంది సహకరం అందడంతో వారు ఎంతగా బరితెగించారో అర్థమవుతోంది.గతంలో పని చేసిన తహసీల్దార్ అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపి స్థలాన్ని కాపాడితే ప్రస్తుత అధికారులు నిఘా లేకపోవడంతో.. అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.....వివరాల్లోకి వెళ్ళితే మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. ప్రభుత్వ స్థలం కనపడితే కబ్జాదారుల చేతుల్లోకి పోతున్నాయి.కబ్జా చేసిన ప్రభుత్వ భూముల్లో యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతూ పేద ప్రజలకు లక్షలాది రూపాయలకు విక్రయిస్తున్నారు.సదరు కబ్జాదారుల పై మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా కూల్చివేతలు చెడుతున్నారు.దీంతో స్థానిక ప్రజల నుంచి మండల రెవెన్యూ అధికారులపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.కొంత మంది నాయకులు కబ్జా దారులను ప్రోత్సహిస్తూ వారు సొమ్ము చేసుకుంటున్నారు.

**కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు**

సర్వేనంబర్ 63/1లో దేవేందర్ నగర్ కాలనీ ఉంది. ఇందులోని ప్రభుత్వ పాఠశాల,వాటర్ ట్యాంక్ వద్ద పెద్ద గుట్ట ఉంది.దీనిని తవ్వి 2 వేల గజాల స్థలంను రెండు మాసాల క్రితం చదును చేశారు.కొంత మందికి నకిలీ పట్టాలను సృష్టించి 60 గజాల చొప్పున విక్రయాలు చేశారు.వారు నిర్మాణాలు చేపడుతుండగా స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వాటిని జేసీబీతో కూల్చివేశారు.మరలా ఇప్పుడు గుడిసెలు వేయగా విద్యుత్ శాఖ నుంచి కరెంట్ మీటర్లు కూడ పొందారు. సర్వేనంబరు 63/1లోని రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద పెద్ద గుట్ట ఉంది.2023 సంవత్సరం జనవరి మాసంలో జేసీబీతో గుట్టను తొలగించారు. అందులో 60 గజాల చొప్పున 11 ప్లాట్లు చేశారు. అందులో కొంత మంది వ్యక్తులు బేస్మెల్స్ చేపడుతున్నారు. అధికారులు వాటిని కూల్చి వేస్తున్నారు.సర్వేనంబరు 63/26 నుంచి 63/39లో గౌతమ్ నగర్ కాలఫీ ఉంది. 1980 సంవత్సరంలో కాలనీ ఏర్పడింది.తరువాత ఇది ప్రభుత్వ స్థలమని అధికారులు,ప్రవేట్ స్థలమని స్థల యజమానులు చెబుతున్నారు.ఈ క్రమంలో స్థల యజమానులను ఇళ్లు కట్టుకోకుండా అధికారులు అడ్డుకుంటున్నారు. అధికారులు,స్థల యజమానులు కోర్టుకు వెళ్లారు. సదరు స్థలంపై కోర్టు స్టేటస్ కో విధించింది.దీంతో అక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టి వద్దని తెలిపిన కబ్జా దారులు నిర్మాణాలు చేపడుతున్నారు.

**అధికారులు... కబ్జాదారులు మిలాఖత్....**

'మేడిపల్లి మండల రెవెన్యూ అధికారులు,కబ్జాదారులు మిలాఖత్ అయి ప్రభుత్వ స్థలాలను కొల్లగొడుతున్నారనే ఆరోపణలున్నాయి. స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు చూసిచూడనట్లు వ్యహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు డబ్బులు తీసుకుని చూసిచూడనట్లు ఉండేందుకు 'ఒక్కొక్క నిర్మాణానికి లక్ష రూపాయలు తీసుకుంటున్నట్లు స్థానికంగా ఆరోవణలు వస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా కూల్చి వేస్తున్నారు.మరలా రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారు.







## ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లినా....

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 63/1లోని దేవేందర్ నగర్, రాజీవ్ నగర్, 63/26,టు39 సర్వే నెంబర్ లో గల గౌతమ్ నగర్ లో జరిగే కబ్జాలపై ముఖ్యమంత్రి కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశాం. అయినా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే విషయంపై మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు.

**బోడగల్ల సదానంద్**
దేవేందర్నగర్ కాలనీ
వీకర్ సెక్షన్ సొసైటీ ఉపాధ్యక్షులు

## ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు కృషి..

బోడుప్పల్ లో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు కృషి చేస్తున్నాం.నిత్యం పర్యవేక్షిస్తూ నిర్మాణాలు జరగకుండా చూస్తున్నాం, ఎవరైన రాత్రి పూట నిర్మించే నిర్మాణాలను వెంటనే జేసీబీతో కూల్చి వేస్తున్నాం. ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**హసీనా**
తహసీల్దార్, మేడిపల్లి



## పీజీ ఫీజులు తగ్గించాలి

- ఓయూ విద్యార్థుల నిరసన

✍ జయభేరి, సికింద్రాబాద్:

ఉస్మానియా యూనివర్సిటీ సంబంధిత పిజి డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన ఫీజులకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుండి ఓయూ పరిపాలన భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పరిపాలన భవనం ముందు బయట నుంచి ఓయూ విసి బయటకు రావాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో పరీక్ష ఫీజులు చూస్తుంటే విద్యార్థులు బెంబేలెత్తిపోతున్నారని మండిపడ్డారు. ఓయూలో ఫీజులు మాతో కట్టడం కాదని విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకొని గ్రామాలకు తరలిపోతున్నారని మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ అంటేనే పేద విద్యార్థుల యూనివర్సిటీ అని అన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలను తలతన్నేవిధంగా ఓయూలో పరీక్ష ఫీజులు ఉన్నాయంటే సిగ్గుచేటు అని అన్నారు. పరీక్ష ఫీజుల పెంపులో ఉస్మానియా యూనివర్సిటీ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ బంధువుల యూనివర్సిటీలను కాపాడడానికి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.

## బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదు

- మంత్రి కోమటిరెడ్డి

✍ జయభేరి, మహబూబ్‌నగర్:

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. టన్నెల్ లోపల ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు చిక్కుకోవడంతో వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల, హైడ్రా, ఇండియన్ ఆర్మీ, స్పెషల్ బెటాలియన్ల ఆధ్వర్యంలో సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎస్ఎల్‌బీసీ ప్రమాద స్థలి దోమలపెంటకు బయలుదేరి వెళ్లారు. సహాయక చర్యలు పర్యవేక్షించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదని ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిరంతరం అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తూప్రాన్ రైలు ప్రమాదంలో స్కూల్ విద్యార్థులు చనిపోతే కేసీఆర్ కనీసం వెళ్లి పరామర్శించలేదని విమర్శించారు. మీరు చేయని పనులు మేము చేస్తున్నామని.. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండాలన్నారు. ఆపదలో ఉన్న వారికి మనోధైర్యం ఇవ్వాలని, సురక్షితంగా తీసుకురావడానికి సలహాలు ఇవ్వాలన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదని. అందరినీ బయటకు తెచ్చిన తర్వాత మళ్లీ పనులు మొదలు పెడతామని ఆ తర్వాత బీఆర్ఎస్ వాళ్ల సంగతి చెబుతామన్నారు.

ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది, గత ప్రభుత్వం బీఆర్ఎస్, ఎస్ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేసిందని, మేము దాన్ని పూర్తి చేయాలని భావిస్తే ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందులో చిక్కుకున్న 8 మంది క్షేమంగా బయటకు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. సొరంగం గురించి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదన్నారు. పదేళ్లు సొరంగాన్ని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని కాళేశ్వరంలో చిన్న చిన్న సొరంగం పనులకు ఎంతో మంది చనిపోయారని, కాళేశ్వరంలో చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఏమైనా రెస్క్యూలు చేశారా అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. కాగా ఆదివారం సాయంత్రం వరకు మూడు బృందాలు లోపలికి వెళ్లాయి.

అయితే సొరంగంలో దాదాపు 2.5 మీటర్ల నుంచి 3 మీటర్ల ఎత్తున బురద పేరుకుపోవడం,నిమిషానికి 3500 లీటర్ల వరకు ఊటనీరు వస్తుండటం, ప్రమాదం జరిగిన తర్వాత పేరుకుపోయిన నీరు నిల్వ ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. దాదాపు 13 కిలోమీటర్ల వరకు విద్యుత్తు సరఫరాను, వైఫైని పునరుద్ధరించగా. అక్కడి వరకు ఆక్సిజన్ సరఫరా నిర్విరామంగా కొనసాగుతోంది. టన్నెల్ లోపల ఇరుకుగా ఉండటం, దిగువన బురద కారణంగా అడుగు తీసి అడుగు వేయలేని స్థితి ఉండటంతో. సహాయక చర్యలకు ఎక్కువ బృందాలను తీసుకెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్ టీబీఎం, నుంచి దాదాపు 400 మీటర్ల వరకు మట్టి కూరుక పోయిందని సహాయక చర్యల్లో పాల్గొని తిరిగివచ్చిన వారు చెబుతున్నారు. దీంతో లోపల చిక్కుకున్నవారి పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని భావిస్తున్నారు. పెద్ద ఎత్తున బురద పేరుకుపోవడం, వారు ఉన్న వైపునకు గాలి సరఫరా లేకపోవడం, ప్రమాదం జరిగి దాదాపు రెండు రోజులు అవుతుండటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది.

లోపలికి వెళ్లివచ్చిన వారు కూడా. సహాయక చర్యలు పూర్తయి, టన్నెల్‌లో చిక్కుకున్నవారి వద్దకు వెళ్లాలంటే కనీసం మూడు రోజుల సమయం పడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం మూడో బృందంలో మధ్యాహ్నం ఒంటి గంటకు టన్నెల్ లోపలికి వెళ్లి సాయంత్రం 6.40 గంటలకు బయటకు వచ్చారు. అక్కడ నెలకొన్న పరిస్థితి ప్రకారం ఎన్ని రోజులు పడుతుందో స్పష్టంగా చెప్పలేమన్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని చిక్కుకున్న వారిని కాపాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.





## ముగిసిన అంతర పాఠశాల ఖో ఖో ఛాంపియన్షిప్

✍ జయభేరి, అబ్దుల్లాపూర్ మెట్టు, ఫిబ్రవరి 24:

రంగారెడ్డి జిల్లా,పెద్ద అంబర్ పెట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్ వ్యాస్ మోడల్ స్కూల్ యాజమాన్యం రెండు రోజులపాటు ఖో ఖో పోటీలు నిర్వహించరు. ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన 16 బాలుర జట్లు, 8 బాలికల జట్లు పాల్గొన్నాయి. పిల్లలు చదువుతోపాటు క్రీడలలో కూడ రాణించాలన్నా ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ఇంచార్జ్ శ్రీమతి విశాఖ అన్నారు.బాలికల విభాగం లో పెద్ద అంబర్ పెట్ కు చెందిన రాజశ్రీ విద్య మందిర్ పాఠశాల విద్యార్థులు గెలుపొందగా బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపట్ల విజేతలుగా నిలిచారు.గెలిచిన వారికి పాఠశాల ఇన్చార్జి శ్రీమతి విశాఖ బహుమతులు అందజేశారు.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు అవార్డులు బహుకరించారు. బాలుర విభాగంలో ఏకలవ్య అవార్డు చింతపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కార్తీక్ గెలుపొందగా బాలికల విభాగంలో కుమారి జానకి, పెద్ద అంబర్ పెట్ రాజశ్రీ విద్యా మందిర్ జక్కిరెడ్డి ప్రణతి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన కోచ్ లు గోపి కిషోర్, నీలేష్, సాయిరాం, శేఖర్, శ్రీశైలం, లావణ్య, శ్రీకాంత్, ప్రకాష్, ప్రవీణ్, అనూష, జోష్నా గవర్నమెంట్ పిటి సాయి కృష్ణతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





✍ జయభేరి, హయత్ నగర్ :

బుధవారం రోజున మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయాల వద్ద భక్తులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు, సంబంధిత శానిటేషన్ జవాన్ రామ్ చందర్, సూపర్వైజర్లు జవాన్ మధు, వెంకట్ రెడ్డి, రాజ్ కుమార్, యాదయ్యకి తెలపడం జరిగింది.

## ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ కళ్లెం





✍ జయభేరి, బాల్కొండ :


బాల్కొండ నియోజకవర్గ లోని మోర్తాడ్, బాల్కొండ మండలంలో MLC పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ బండారు భాస్కర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్అదిలాబాద్మెదక్ నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.అంజిరెడ్డి చిన్నమైల్,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కి మొదటి ప్రాధాన్య ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రెడ్డి, మోర్తాడ్ మండల అధ్యక్షులు నరేష్, బి.యన్.రెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం సోదరుడి హత్య

✍ జయభేరి, కరీంనగర్, ఫిబ్రవరి 24:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన జంగిలి బసవయ్యకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. అందరికీ వివాహాలయ్యాయి. బసవయ్య కుమారుడు శ్రీనివాస్ ఆర్టీఏ ఏజెంట్‌గా పనిచేసేవాడు. మరో కుమారుడు గతంలోనే మరణించాడు. ముగ్గురు కూతుళ్లల్లో పెద్ద కుమార్తె భారతపు వరలక్ష్మి భర్త చనిపోవడంతో 22 ఏళ్లుగా పుట్టింట్లోనే తండ్రి దగ్గర ఉంటోంది. చిన్న కుమార్తె వొడ్నాల శారద కూడా భర్తను వదిలేసి తండ్రి వద్దే పుట్టింట్లో ఉంటోంది. ఈ ఇద్దరు బసవయ్యకున్న ఆస్తిలో భాగంగా ఇంటిపక్కనే ఉన్న వంద గజాల స్థలాన్ని తమకివ్వాలని తండ్రిని బలవంతం చేస్తున్నారు. కానీ, వందగజాల భూమిని కొడుకు శ్రీనివాస్‌కే రాసిస్తానని తండ్రి చెప్పడంతో.. అప్పట్నుంచీ గొడవ మొదలైంది. దాంతో వరలక్ష్మి, శారదా ఇద్దరూ కలిసి కోర్ట్ మెట్లెక్కారు. ఇప్పటికే ఈ కేసు కోర్టులో నడుస్తోంది. శ్రీనివాస్ ప్రస్తుతం హనుమాన్ వాడలో కిరాయి ఉంటుండగా.. ఆదివారం వేళ తల్లి దండ్రులను చూడ్డానికి పోచమ్మవాడలోని సొంత ఇంటికి వచ్చాడు. తండ్రితో మాట్లాడుతున్న క్రమంలో వరలక్ష్మి, శారదా కూడా మధ్యలో ఎంటరయ్యారు. దాంతో భూమి విషయంలో మాటామాటా పెరిగింది. ఇద్దరు చెల్లెళ్లు కట్టెలందుకుని రోడ్డు మీదకు ఈడ్చి శ్రీనివాస్‌ను చితకబాదారు. దాంతో తలపైన గాయాలైన శ్రీనివాస్ అక్కడికక్కడే మూర్ఛబోగా... ఆసుపత్రికి తరలించారు. కానీ, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందడంతో ఈ ఘటన జగిత్యాలలో సంచలనంగా మారింది.పోచమ్మవాడలో ఉన్న వందగజాల స్థలం విలువ సుమారు 20 లక్షల వరకూ ఉండొచ్చునేమో. కానీ, నిత్యం కలిసుండే ఒకే కుటుంబంలో పట్టువిడుపులేకుండా... కాంప్రమైజ్ అవ్వకుండా... ఒకరినొకరు అర్థం చేసుకునే పరిస్థితుల్లేకుండా నిత్యం గొడవ పడటం.. అది కాస్తా ముదిరి ప్రాణాలపైకే తేవడం బసవయ్య కుటుంబంలో తీవ్రవిషాదాన్ని రేపింది. మృతుడు శ్రీనివాస్ భార్య ఫిర్యాదు మేరకు వరలక్ష్మి, శారదపై పోలీసులు మర్డర్ కేసు నమోదు చేశారు. మరోవైపు, నిందితులు వరలక్ష్మి, శారదా పోలీసుల ముందు లొంగిపోయారు. మొత్తంగా సభ్యసమాజం నివ్వెరబోయేలా చేసిన ఈ ఘటన మానవ సంబంధాలు రాను రాను ఎంతలా మసకబారిపోతున్నాయో చూపించింది.

జయభేరి సినిమా
06
25-02-2025
మంగళవారం
jayabheridaily.com



# నా కూతురు వాళ్ల నాన్న దగ్గరుంది..

నటిగా, నిర్మాతగా కొనసాగుతున్న టాలీవుడ్ సెలబ్రిటీల్లో ఒకరు మంచు లక్ష్మి. కెరీర్ తొలినాళ్లలో బ్యాక్ బ్యాక్ సినిమాలు చేసిన ఈ భామ కొంతకాలంగా సినిమాల విషయంలో నెమ్మదించిన విషయం తెలిసిందే. కాగా వ్యక్తిగత జీవితానికి సంబంధించి.. అందులోనా వైవాహిక జీవిత విషయాలపై పలు సందర్భాల్లో నెట్టింట చర్చ నడిచిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మంచు లక్ష్మి భర్తతో కలిసి తక్కువగా కనిపించడంతో.. ఈ భామ భర్తకు దూరంగా ఉంటుందని నెట్టింట పుకార్లు షికారు చేశాయి. అయితే ఈ పుకార్లపై ఎప్పుడూ అంతగా స్పందించని మంచు లక్ష్మి తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. నా భర్త పేరు ఆండీ శ్రీనివాసన్. ఆయన విదేశాల్లో ఐటీ ప్రొఫెషనల్‌గా పనిచేస్తున్నారు. మా వైవాహిక జీవితంలో మేము చాలా అన్యోన్యంగా ఉంటామని చెప్పింది. మేము సమాజంలో బతికేలా స్వేచ్ఛను ఇచ్చిపుచ్చుకుంటాం. జనాలు ఏమనుకుంటున్నారో ఆలోచిస్తూ మా ప్రశాంతతను కోల్పోం. నేను ప్రస్తుతం నా భర్తతో కలిసి ఉంటున్నా. నా కూతురు ఇప్పుడు వాళ్ల నాన్న దగ్గర ఉందంటూ చెప్పుకొచ్చింది మంచు లక్ష్మి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆదిపర్వం ప్రాజెక్టుల్లో నటిస్తుండగా.. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కనికరం లేని క్రూరత్వం




'హిట్' ఫ్రాంచైజీలో ఇప్పటివరకూ వచ్చిన రెండు సినిమాలూ భారీ విజయాలను అందుకున్న విషయం తెలిసిందే. తొలి భాగంలో విశ్వక్‌సేన్, మలిభాగంలో అడివి శేషు కథానాయకులుగా నటించగా, ఈ మూడో భాగంలో స్టార్ హీరో నాని హీరోగా నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. తొలి రెండు భాగాలను తలదన్నేలా మూడో భాగాన్ని దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్నారని చిత్ర బృందం చెబుతున్నది. సోమవారం హీరో నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. పోలీసులను కలవరపెట్టే వరుస హత్యల నేపథ్యంలో ఈ టీజర్ మొదలైంది. హంతకుల్ని పట్టుకోవడంలో పోలీసులు విఫలం అవుతున్నారు. చివరి ప్రయత్నంలో టెర్రిఫిక్, బ్రూటల్ ఇన్వెస్టిగేటర్ అర్జున్ సర్కార్‌ని పోలీసులు ఆశ్రయించారు. ఇలా ఆద్యంతం ఉత్కంఠగా టీజర్ సాగింది. ఇందులో నాని అర్జున్ సర్కార్‌గా అత్యంత శక్తిమంతమైన పాత్రలో కనిపిస్తారని, కఠినత్వానికీ, కనికరం లేని తత్వానికి ప్రతీకగా ఆయన పాత్ర సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. టీజర్‌లో ఓ నేరస్థుడ్ని కసిగా పొడిచి, కత్తిని పైకి లాగడం.. ఆ రక్తం రూఫ్‌పై చిమ్మడం ఆ పాత్ర క్రూరత్వాన్ని వెల్లడిస్తున్నది. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, నిర్మాణం: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్.



# అందాలతో హీటెక్కిస్తున్న డ్రాగన్ బ్యూటీ..

లవ్ టుడే ఫేమ్ కోలీవుడ్ దర్శకుడు, హీరో ప్రదీప్ రంగనాథన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈయన తన యాక్టింగ్‌తో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. అయితే ఈయన నటించిన తాజా చిత్రం రిటర్న్ ఆఫ్ ద డ్రాగన్. ఈ మూవీ తమిళంలో డ్రాగన్‌గా రిలీజ్ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి కురిపిస్తుంది. కాగా, తెలుగులో రిటర్న్ ఆఫ్ ద డ్రాగన్‌గా రిలీజై పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తుంది. ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్, లోహర్ కయాదు హీరోయిన్స్‌గా నటించారు. డ్రాగన్ మూవీకి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో అందులో నటించిన లోహర్ కయాదుకు కూడా అంతకు మించి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన నటన, అందంతో అందరినీ ఫిదా చేసిందనే చెప్పాలి. ఈ బ్యూటీ 2022లో శ్రీ విష్ణు సరసన అల్లూరి సినిమాలో నటించింది. ఈమూవీ ద్వారా ఈ అమ్మడుకు అంత ఫేమ్ రాలేదు. కానీ డ్రాగన్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ స్టేస్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. దీంతో ఈ బ్యూటీని చూసిన ప్రతి ఒక్కరూ స్టార్ మెటీరియల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలోనే తన గ్లామర్‌తో యూత్‌ను కట్టిపడేసిన ఈ ముద్దుగుమ్మ తాజాగా తడి తడి అందాలతో మరోసారి కుర్రకారు గుండెలను పిండేసింది. చీరలో ఒయ్యారంగా.. నీటిలో సందడి చేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో ఏంటీ బ్యూటీ ఈ అరాచకం.. కుర్రకారును ఆగం చేస్తున్నావు అంటున్నారు నెటిజన్స్.



# ఈ వయ్యారి వలపు

ఈ ముద్దుగుమ్మ 2016లో మలయాళ చిత్రం పాప్‌కార్న్‌తో తన చలనచిత్ర రంగ ప్రవేశం చేసింది. తర్వాత తమిళ భాషా యాక్షన్ థ్రిల్లర్ కలారిలో తేన్మొళిగా కనిపించింది ఈ బ్యూటీ. ఇది ఆమె తొలి తమిళ చిత్రం. ఆమె తర్వాత ఫిబ్రవరి 2022లో విడుదలైన భీమ్లా నాయక్‌లో నటించింది. ఈ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయింది. తర్వాత తెలుగులో బింబిసారలో కథానాయకిగా నటించి బ్లాక్ బస్టర్ అందుకుంది. తర్వాత సార్ సినిమాతో తెలుగులో మరో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇందులో ధనుష్ తో జోడిగా కనిపిచింది. తర్వాత సాయి ధరమ్ తేజ్ సరసన నటించిన విరూపాక్ష సినిమాతో నటవిశ్వరూపం చూపించి ప్రేక్షకులను భయపెట్టింది. ఇటీవల లవ్ మీ ఈఫ్ యూ డేర్ అనే సినిమాలో అదితి పాత్రలోకనిపించింది. ప్రస్తుతం తెలుగులో నిఖిల్ హీరోగా చేస్తున్న స్వయంభూ సినిమాలో కథానాయకిగా నటిస్తుంది ఈ కోమలి. ఇంకా మరో రెండు ఇతర భాష చిత్రాలు చేస్తుంది.




# సరసర వచ్చినాడు చిచ్చరపిడుగంటివాడు..

అగ్ర హీరో పవన్‌కల్యాణ్ నటిస్తున్న తొలి జానపద చిత్రం 'హరిహర వీరమల్లు'. చారిత్రాత్మక పాత్రలతో కూడిన ఈ ఫిక్షన్ డ్రామాలోని కొంతభాగాన్ని క్రిష్‌జాగర్లమూడి దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి ఈ సినిమాకు దర్శకుడు జ్యోతికృష్ణ. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా పానిండియా స్థాయిలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా సోమవారం ఈ సినిమాలోని రెండో పాటను విడుదల చేశారు. 'కోరకోర మీసాలతో కొదమ కొదమ అడుగులతో.. కొంటె కొంటె చెణుకులతో.. కొలిమి లాంటి మగటిమితో.. సరసర వచ్చినాడు చిచ్చరపిడుగంటివాడు.. ఏదో ఏదో తలచినాడు.. ఎవ్వరినో వెతికినాడు.. ఎవరంట.. ఎవరంట..' అనే కోరస్‌తో ఈ పాట మొదలైంది.. 'కొండపల్లి ఎండిబొమ్మా.. కోలకళ్లతో చూసిందమ్మా.. తీయతియ్యని తేనెలకొమ్మా.. తీయని తెరలే తీసిందమ్మా.. వజ్రాల జిలుగులున్నా.. రత్నాల ఎలుగులున్నా.. కెంపుల్లా ఒంపులున్నా.. మొహరీల మెరుపులున్నా.. నా పైడి గుండెల్లోన యేడి పుట్టించీ.. మరిగించి మరిగించి.. కరిగించి కరిగించి.. కొల్లగొట్టి నాదిరో.. కొల్లా గొట్టి నాదిరో..' అంటూ జానపద శైలి సాహిత్యంతో, మాస్ మెచ్చే బీట్‌తో పాట సాగింది.

చంద్రబోస్ రాసిన ఈ పాటను ఎం.ఎం.కీరవాణి స్వరపరచగా, మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా ఆలపించారు. ఇది పానిండియా సినిమా కావడంతో వివిధ భాషల్లో వివిధ గాయనీగాయకులు ఈ పాటను పాడగా, తమిళంలో పా.విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడంలో వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు. పవన్‌కల్యాణ్, నిధి అగర్వాల్‌పై చిత్రీకరించిన ఈ పాట అభిమానుల్ని అలరించేలా కలర్‌ఫుల్‌గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ నృత్యాలు ఈ పాటకు అదనపు ఆకర్షణ. 17వ శతాబ్దపు మొగల్ సామ్రాజ్య నేపథ్యంలో భారీ ఫిక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాబిన్‌హుడ్ తరహా పాత్రలో పవన్‌కల్యాణ్ కనిపిస్తారు. బాబీ డియోల్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్, సమర్పణ: ఏ.ఎం.రత్నం.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com